# ఇందిరా మహిళా శక్తితో మహిళల్లో గణనీయ మార్పు




మహిళా శక్తి ఆర్టీసి బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి, కలెక్టర్

- ప్రజా పాలనలో మహిళలకు పెద్దపీట వేస్తాం
- కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేస్తాం
- రాష్ట్ర పాడిపరిశ్రమలు, క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి



**మక్తల్ టౌన్, జూలై19 ప్రభాతవార్త :** మహిళల జీవన విధానంలో గణనీయ మార్పులు తీసుకురావడానికి ఇందిరా మహిళాశక్తి పథకం కీలకంగా మారుతుందని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మక్తల్ పట్టణంలో రవి కనెక్షన్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఇందిరా మహిళ శక్తి సంబరాలు మహిళలతో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి ఘనంగా నిర్వహించారు. రాబోయే రోజుల్లో ఇందిరా మహిళా మహిళా క్యాంటీన్ మాదిరిగానే రాష్ట్రవ్యాప్తంగా భోజన క్యాంటీన్లను ఆసుపత్రులలో మహిళా సంఘాలకు అప్పగిస్తామని అన్నారు. మక్తల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక డైరీ డెవలప్మెంట్ క్రీడలు యువజన సర్వీసులు, మత్స్యశాఖ మంత్రి వర్యులు డా. వాకిటి శ్రీహరి నారాయణపేట జిల్లా కలెక్టర్‌సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత, నర్వ, ఉట్కూర్ మండలాల్లోని మహిళా సమాఖ్య సంఘాలకు 1,08,00,000/(ఒక్క కోటి ఎనిమిది లక్షల రూపాయలు) లతో ప్రభుత్వం అందించిన 3ఇందిరా మహిళా శక్తి ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. అనంతరం సంబరాల సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల ప్రగతికి పెద్దపీట వేసిందని తెలిపారు. అందులో భాగం గానే ఇందిరమ్మ ఇండ్ల పేరిట ప్రతి నియోజక వర్గా నికి 3500 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మొదలుపెట్టింది అన్నారు. ఇందిరా మహిళా క్యాంటీన్‌ల పేరుతో మహిళా సంఘాల ద్వారా క్యాంటీన్‌లను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం 2845 మహిళా సంఘాలకు 2023,24 మరియు 2024,25 సంవత్సరంలో వడ్డీలేని రూ.8,28,31,000/- రుణాలను అందించిందని తెలియజేశారు. ఆత్మకూర్ మరియు మక్తల్ మండలాల మహిళా సమాఖ్య సంఘాలకు ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ కొరకు రూ.6,00,00,000/- (ఆరుకోట్ల రూపాయలు) చెక్కును అందించారు. ప్రమాద భీమా చెక్కులను, మినీ గోదాముల చెక్కులను, భీమా చెక్కులను మహిళా సమాఖ్య సంఘాలకు అందించారు. తదనంతరం కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించి ఐదు మండలాల లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ.రవికుమార్, బీసం చెన్నయ్య సాగర్, ఆనంద్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్ అన్ని మండలాల ఎంపీడీవోలు ,ఏపీవోలు, ఏపీఎంలు మహిళా సంఘాల అధ్యక్షులు మహిళలు, ప్రభుత్వ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

# రేషన్ కార్డుల పంపిణీ చారిత్రక నిర్ణయం

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి



మహిళా సంఘాలకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యేడాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి,చిత్రంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**కోయిలకొండ, జూలై 19 ప్రభాతవార్త:** రేషన్ కార్డుల పంపిణీ చారిత్రక నిర్ణయమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రమైన కోయిలకొండ సమీపంలో గల శ్రీవీరభద్రస్వామి దేవాలయ సమావేశపు మందిరంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే పర్ణిక రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా నిరుపేద ప్రజలకు అందలేదన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలోనే సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 828 మహిళా సంఘాలకు రూ.94 లక్షల 64 వేల వడ్డీలేని రుణాలను అందించడం జరిగిందన్నారు. బ్యాంకుల ద్వారా ఆరు సంఘాలకు ఐదు కోట్ల రుణాలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. అంతకుముందు కోయిలకొండ మండలంలో రాంపూర్, అంకెళ్ళ, కోయిలకొండ గ్రామాలలో నూతన సబ్ స్టేషన్‌లకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. గత ప్రభుత్వా హాయంలో ఎక్కడ ఒకే దఫాలో ఇన్ని సబ్ స్టేషన్లు మంజూరైన దాఖ లాలు లేవన్నారు. అధిక ఓల్టేజి సమస్యతో తరచూ మోటర్లు కాలిపోయేవని ఇక ఆ సమస్య ఉండదన్నారు. మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు విక్రమ్ తేజ్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండి నాగరాజ్, ఐకెపి సీసీలు నరేష్, కేశవులు, బద్రి నాయక్, కృష్ణవేణి, మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లను అభివృద్ధిలో నెంబర్ వన్ చేస్తాం

- మీకు తమ్ముడిగా అండగా ఉంటాను : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- జడ్చర్లలో మహిళా శక్తి సంబురాలు
- హాజరైన కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్, కలెక్టర్ విజయేంద్ర బోయి



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, ఒబేదుల్లా కొత్వాల్, కలెక్టర్

**జడ్చర్ల, జూలై19, ప్రభాతవార్త:** జడ్చర్లను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. జడ్చర్లలోని చంద్రాగార్డెన్స్‌లో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి పాల్గొన్నారు. అనంతరం మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మహిళల అభివృద్ధి లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని, మహిళా సాధికారత మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, మీకు తమ్ముడిగా మిమ్మల్ని ఎప్పటికీ కాపాడతాను అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు బస్సులు, ఇంద్ర శక్తి క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, మహిళల కోసం ప్రత్యేక పథకాలు అమలు చేసి ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. అనంతరం మహిళా సంఘాలకు రూ.3.36 కోట్లు విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశారు. బస్సుల అద్దె కోసం రూ.1.38 కోట్లు,లోన్ బీమా రూ.18.23 లక్షలు, ప్రమాద బీమా రూ.30 లక్షలు, బ్యాంకు లింకేజ్ రూ.16.50 కోట్లు పంపిణీ చేశారు. అంతకముందు పట్టణంలోని 14 వ వార్డులో రూ.1.35కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జడ్చర్లను పట్టించుకోలేదని, జడ్చర్ల మున్సిపాలిటీ నిధులు రూ.30కోట్లు మహబూబ్‌నగర్‌కు తీసుకుపోతుంటే పట్టించుకోలేదని ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండా 100పడకల దవాఖాన నిర్మించారని, గతంలో విద్యుత్ శాఖకు మంత్రిగాఉన్న లక్ష్మారెడ్డి ఒక్క సబ్ స్టేషన్ మంజూరు -మిగతా4లో..

# యూరియా కోసం క్యూ కట్టిన రైతన్న

రైతులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదు : ఏవో కృష్ణ కిషోర్



యూరియా బస్తాల కోసం క్యూలో నిల్చున్న రైతులు

**నవాబుపేట, జూలై 19 ప్రభాతవార్త :** యూరియా బస్తాల కోసం రైతులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం రైతులకు యూరియా బస్తాలను అందజేశారు. ఈ క్రమంలో ఉదయం 8గం.లనుండి రైతులు కోసం బారులు తీరారు. వీరితో పాటు మహిళా రైతులకు కూడా లైన్లో బస్తాల కోసం నిరీక్షించారు. కార్యాలయంలో రైతులు చాలాసేపు నిరీక్షణ చేయాల్సి వచ్చిందని రైతులు వాపోయారు. మండలానికి 1600 బస్తాలు వచ్చాయని అందులో 600 బస్తాలు సహకార సంఘం కేంద్రంలో అందజేస్తున్నామని శనివారం సాయంత్రం వరకు మూడు లారీల స్టాక్ ఇంకా 900 బస్తాలు స్టాక్ వస్తుందని రైతులందరికీ బస్తాలుఅందుతాయని వ్యవసాయాధికారి కృష్ణకిషోర్‌అన్నారు. ఒక్కసారిగా రైతులు కార్యాలయానికి రావడంతో లైనులో నిలబడవలసి వచ్చిందని యూరియా కోసం కొంచెం గందరగోళం ఏర్పడిందని అన్నారు. సిబ్బంది ఒక్కో రైతుకు రెండు లేదా మూడు మాత్రమే యూరియా బస్తాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మూడు లారీల స్టాక్ వచ్చిన వెంటనే రైతులకు అందజేస్తామని ఎలాంటి గందరగోళం అవసరం లేదని రైతులను నిశ్చింతగా ఉండాలని తెలియజేశారు.

# వెన్నుపోటు పొడిచి వెళ్ళిన వారికి తిరిగి పార్టీలో స్థానం లేదు

- ◆ స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బిఆర్ఎస్ పక్షాన నిలవడం ఖాయం
- ◆ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యేఎస్.రాజేందర్ రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, జూలై 19 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా శనివారం నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామములో మార్కండేయ స్వామి ఆలయ మినీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బిఆర్ఎస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు యస్.రాజేందర్‌రెడ్డిపాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీనీ ఓడించి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని మాజీ శాసనసభ్యులు యస్. రాజేందర్ రెడ్డ్ పిలుపునిచ్చారు. ముందుగా గ్రామాలా వారిగా కార్యకర్తలతో సలహాలు సూచనలు తెలుసుకొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వపాలనలో రైతులు,కార్మికులు, విద్యార్థులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అందక ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం అనివార్యం అని అన్నారు. అందుకే బిఆర్ఎస్ శ్రేణులు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి అని పిలుపునిచ్చారు. రేపటి నుండి మండలాల ముఖ్య నాయకులు గ్రామాలలో పర్యటించి ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ఎట్లా తూట్లు పొడిచింది అని వివరించండి అదేవిధంగా మన శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, 6గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమై ప్రజలలో చులకన అయ్యిందని ఎన్నికల అంతరం గ్యారంటీగా రైతు భరోసా ఎత్తివేస్తారని జోస్యం చెప్పారు. ప్రజలలో కెసిఆర్ పట్ల, బిఆర్ఎస్ పార్టీ పట్ల ఆదరణ పెరిగిందని ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ఎన్నికలలో పోరాడాలని అన్నారు. ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు ఏవిధంగా వ్యవహరించి ప్రజలకు చేరువ కావాల్సిన వ్యూహాలను వివరించారు. ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు చేయాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. మా ప్రభుత్వం ఉన్నప్పుడు కేసీఆర్ తెచ్చిన ప్రతి ప్రథకము ప్రతి గడప గడపకు వెళ్లి గుర్తు చేయండి కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస ప్రభుత్వం 17 ఎంపీటీసీలు 28 గ్రామపంచాయతి స్థానాలు మనమే విజయం సాధించాలి. వెన్నుపోటు పొడిచిన మన పార్టీ నుండి పోయిన నాయకులు కానీ కార్యకర్తలు కాని ఆటువువంటికి వాళ్లకు మనపార్టీలో స్థానంలో లేదు ఆశ వదులుకోండి అని అన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువ నాయకులు, సోషల్ మీడియా సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూరాలకు 1,14,000 ఇన్‌ఫ్లో

▸▸ 23గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై19, ప్రభాతవార్త :** జూరాల డ్యామ్‌కు వరద ప్రవాహం పెరుగుతున్నది. కర్ణాటక నుంచి భారీగా వరద ప్రవాహం నమోదు కావడంతో శుక్రవారం మళ్లీ గేట్లు ఎత్తారు. శనివారం జలాశయానికి 1,14,000క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల పూర్తి సామర్థ్యం 9.657టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 3.572 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్‌కు 28,505 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 89,378 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అదేవిధంగా బీమా లిఫ్టు-1కు 650 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్ట్‌కు315 క్యూసెక్కులు, ఆర్డీఎస్ కెనాల్‌కు 150 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 1030 క్యూసెక్కులు, కుడి కాలువకు 600 క్యూసెక్కులు, సమాంతర కాలువకు 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 1,21,994 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.

## భూత్పూర్ రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా నీరు విడుదల



అధికారులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**మక్తల్ టౌన్, జూలై 19 ప్రభాతవార్త :** మక్తల్ మండల పరిధిలో గల భూత్పూర్ జలాశయంనుండి కుడి కాలువ ద్వారా రైతులకు నీరు సరిగ్గా వదల వదలడం లేదని రైతులు తెలపడంతో స్పందించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సంబంధిత అధికారులకు చెప్పి కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేయించారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, చందాపురం అశోక్‌గౌడ్, నరేందర్‌రెడ్డి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అలుగు పారుతున్న పర్దిపూర్ రిజర్వాయర్



**చిన్నచింతకుంట, జూలై 19 ప్రభాతవార్త :** మండలంలోని పర్దిపూర్ గ్రామ సమీపంలో గల రిజర్వాయర్ శనివారం అలుగు పాడుతూ కనువిందు చేస్తున్నది. ఎగువన కురిసిన వర్షాలతో పాటుగా జూరాల నుంచి ఉంద్యాల పంప్ హౌస్ ద్వారా కోయిల్ సాగర్ ప్రాజెక్టులోకి వెళ్లే నీరు పర్దిపూర్ రిజర్వాయర్ గుండా తీలేరు సమీపంలోని పంప్‌హౌస్ నుంచి కోయిల్ సాగర్ ప్రాజెక్టులోకి చేరుతాయి. ఈ క్రమంలో పర్దిపూర్ రిజర్వాయర్ నిండుకుండలా మారింది. దీంతో పర్దీపూరు గ్రామ సమీపంలో ఆలుగు పాడుతుండడంతో చూపరులను ఎంతో కనువిందు చేస్తున్నది. ఈ అడుగు ద్వారా నీటి ఉధృతి మన్నేవాగు గుండా చిన్నచింతకుంట మండలంలోని ప్రధాన ఊకచెట్టు వాగులోకి చేరి ఎదులాపూర్ ,చిన్నచింతకుంట, కురుమూర్తి ,అల్లిపూర్ చెక్ డ్యాంలకు చేరనుంది. దీంతో చెక్ డ్యాములు నిండుకుండల్లా మారనున్నాయి. భూగర్భ జలాలు కూడా మరింత పెరిగేందుకు దోహదపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సారూ.. మా తండాకు రోడ్డు వేయించండి

- వేడుకుంటున్న కోల్వాయి తండా విద్యార్థులు
- చిన్నవర్షానికే రోడ్డంతా జలమయం
- అసలే బస్సు లేదు.. ఆపై కాలినడక..

**జడ్చర్ల, జూలై 19, ప్రభాతవార్త:** వర్షాకాలం వచ్చిందంటే ఆ తండా వాసుల ఇబ్బందులు అన్ని ఇన్నీ కావు. అసలే ఊరికి బస్సు లేదంటే చిన్నపాటి వర్షానికే రోడ్డంతా జలమయం కావడంతో కాలినడకన పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు నానా ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. జడ్చర్ల మండల పరిధిలోని గంగాపూర్ నుంచి కోల్వాయి తాండాకు సుమారు కిలోమీటరున్నర దూరం ఉంటుంది. గ్రామానికి వెళ్లడానికి ఆర్టీసీ బస్సుసౌకర్యం లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ కాలినడకన ప్రయాణం సాగించాల్సి వస్తున్నది. తండా నుంచి సుమారు 40మందికి పైగా విద్యార్థులు చదువుల కోసం జడ్చర్ల, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తున్నది. గంగాపూర్‌లో చదివే విద్యార్థులు కాలినడకన పాఠశాలకు ప్రయాణం సాగిస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే రోడ్డు వెళ్లడానికి చాలా ఇబ్బందిగా, భయంగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీళ్లు మోకాళ్లలోతు వస్తున్నాయని భయపడుతున్నారు. తండాకు ఎలాగైనా రోడ్డు సౌకర్యం, బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నామని, స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్పందించి తమకు రోడ్డు ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.



రోడ్డంతా జలమయం కావడంతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

# పండగల ఇందిరా మహిళ శక్తి సంబరాలు

- మహిళలు ఆర్థికంగా ఎదగాలనదే లక్ష్యం : గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి



మహిళా సంఘాలకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

**గద్వాల టౌన్, జూలై 19, ప్రభాతవార్త:** ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని, మహిళలు కోటీశ్వరులుగా ఎదగాలని గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అన్నారు. శనివారం గట్టు మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వంప్రత్యేక పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే నియోజకవర్గం అన్ని రంగాలలో ముందుకు వెళుతుందన్నారు. గట్టు మండల అభివృద్ధి కోసం 780 ఇద్దరమ్మా గృహాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గట్టు మండలం గతంకంటే అన్ని రంగాలలోఎంతో అభివృద్ధి చెందుతుందని, మండలం వ్యవసాయంపైఆధారపడినందును వ్యవసాయానికి అవసరమైన ఇరిగేషన్ నీటి కాలువలు, తాగునీటి సదుపాయంతో పాటురోడ్లనిర్మాణం, విద్యాభివృద్ధికి విశేషకృషి చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్షయంగా మహిళా సంఘాలకు ప్రత్యేక పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం సోలార్ విద్యుత్ ప్లాంట్‌లు, పెట్రోల్ బంకులు, మహిళాశక్తి క్యాంటీన్లు, బస్సులకు యజమానులుగా చేస్తుందని అన్నారు. గోనుపాడు, అలంపూర్‌లలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అలాగే పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రభుత్వస్థలం కేటాయించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళల కోసం ప్రభుత్వం కొత్తగా గట్టు మండలానికి1,700 రేషన్ కార్డులు అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు పనులను వేగవంతం చేసి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసుకోవాలని కోరారు. అంతేగాక 2,030 కోట్ల రూపాయల రుణాలను మహిళా సంఘాలకు మంజూరు చేయడం జరిగిందని, ఏప్రిల్ మాసం నుండి సెప్టెంబర్ మాసం వరకు ఐదు కోట్ల రుణ మాఫీ చేయడం జరిగిందని తెలియజేశారు. మహిళా సంఘం సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షలను బీమా పథకం క్రింద వారి కుటుంబానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహాలను నిర్మూలించాలని కోరారు. గట్టు మండలంలో ప్రస్తుతం 50శాతం అక్షరాస్యత ఉందని, రాబోవు రోజులలో ఆడపిల్లల ను బాగా చదివించి అక్షరాస్యతను 100 శాతానికి పెంచాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రూ.7.25 కోట్ల బ్యాంకు రుణాల చెక్కు, రూ. 47.96 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కు, లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి శాసనసభ్యులుఅందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు, సెర్ప్ డైరెక్టర్ జమున, మార్కెట్ కమిటీచైర్మన్ నల్లహనుమంతు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతి, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన మహిళలు

## నూతన బ్యాంకు ఏర్పాటు చేయాలని ఎంపీకి వినతి



ఎంపీకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, జూలై 19 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో నూతన బ్యాంకు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డిలు శనివారం హైదరాబాదులో ఎంపీ మల్లు రవిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఒకే బ్యాంకు ఉండటం, అది నిత్యం రద్దీగా ఉండడంతో మరొక్క బ్యాంకును ఏర్పాటు చేయాలని ఎంపీనీ కోరినట్లు తెలిపారు. నూతన బ్యాంకు ఏర్పాటుకు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎంపీని కలిసి వినతి పత్రం అందించిన వారిలో పార్టీ నాయకులు తక్కళ్లపల్లి శేఖర్, కొయ్యల పుల్లయ్యలు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**మల్దకల్ జూలై19, ప్రభాతవార్త:** శనివారం మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన వృద్ధ్యాప దంపతులు కర్రెన్న సవారమ్మ వారి మనవరాలు విద్యార్థిని శృతి అనారోగ్య కారణంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సందర్భాన్ని ఆశావర్కర్ ఎస్.కాంతమ్మ, జర్నలిస్ట్ ఎస్.తిరుమలేష్ ద్వారా తెలుసుకున్న మల్దకల్ ఎస్ఐ.నంధీకర్, బిజ్వారం గ్రామంలోని కర్రెన్న,సవారమ్మ నివాసానికి చేరుకొని మానవత్వంతో స్పందించి నెల రోజులపాటు అవసరమయ్యే నిత్యవసర సరుకులను అందించి వీరి ఆస్పత్రుల ఖర్చుల నిమిత్తమై 10 వేల రూపాయలను నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ.నంధీకర్ మాట్లాడుతూ కర్రెన్న,సవారమ్మ దంపతులు వారి మనవరాలు శృతి అనారోగ్యం, ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకొని నా వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశామని అన్నారు. సమాజంలో ఇలాంటి నిరుపేదరికంలో ఉన్నవారికి మన వంతుగా సహాయం అందిస్తే మనోధైర్యంతో పాటు గొప్ప భరోసా ఇచ్చిన వాళ్ళం అవుతామని అన్నారు. ఈ సందర్భంలో కానిస్టేబుల్ తిప్పారెడ్డి, లక్ష్మన్న, హోంగార్డు మురళి, సామాజిక కార్యకర్తలు బిజ్వారం ఎస్.తిమ్మోతి, ఎస్.కర్రెన్న, ఎస్.యువరాజ్ ఉన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎస్సై నంధీకర్

## ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బోనాల సంబురాలు




**మక్తల్ టౌన్, జూలై 19 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాల సంబురాలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ పండుగల యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంవల్ల మన సంస్కృతి, సంప్రదాయాలు విద్యార్థుల్లో పెంపొందుతాయని పేర్కొన్నారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రభలకుండ బోనాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. బోనాలలో వాడేటువంటి పసుపు, వేపాకు యాంటీబయాటిక్ గా పనిచేసి వ్యాధులు రాకుండా కాపాడుతాయని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీష్, పావని, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

### పిల్లిగుండ్ల కాలనీని పరిశీలించిన డా. ప్రేమ్ కుమార్



పూరి గుడిసెలలో నివసిస్తున్న వారి జీవన ప్రమాణాలు అడిగి తెలుసుకున్న సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్ కుమార్

**ఇటిక్యాల, జూలై19 ప్రభాతవార్త:** సొంత ఇల్లులేకుండా పూరి గుడిసెలలో నివసిస్తున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను పేదలకు కేటాయించాలని సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్ కుమార్ జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని పిల్లిగుండ్ల కాలనీలో ఆయన పర్యటించి పలు గుడిసెలను పరిశీలించారు. ఈ సందర్భంగా సొంత ఇల్లు లేకుండా పూరి గుడిసెలలో ఎంతో మంది నివసిస్తున్నారని అలాంటి వారికి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారిని ఆదుకోవాలని కోరారు. పిల్లిగుండ్లలో నిరుపేదలు నివసిస్తుండగా ప్రజల జీవన విధానం దుర్భరంగా ఉందని వాళ్ళ జీవన ప్రమాణాలు చాలా కష్టతరంగా ఉన్నాయని ప్లాస్టిక్ కవర్‌తో నిర్మించుకున్న గుడారాలలో నివసిస్తుండగా చాలా ఇబ్బందులు పడుతున్నారని అందుకు జిల్లా కలెక్టర్ దీనిపై దృష్టి ఉంచి వారికి ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లను కేటాయించేలా చూడాలన్నారు. రాజకీయ నాయకులు కూడా పార్టీలకు అతీతంగా వారి అభివృద్ధికి సహకరించి వారిజీవన విధానం మెరుగుపడే విధంగా తోడ్పాటు అందించాలని సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్ కుమార్ జిల్లా అధికారులను ప్రజాప్రతినిధులను కోరారు.

## బోధన సహాయకులను నియమించాలి

◆ తపస్ సభ్యత్వ అభియాన్‌లో జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి

**ధన్వాడ, జూలై 19 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల కొరతగా ఉన్న పాఠశాలలో వెంటనే బోధన సహాయకులను నియమించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణారెడ్డి కోరారు. నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా తపస్ పని చేస్తుందని ఆయన అన్నారు. ధన్వాడ మండలంలో జరిగిన సభ్యత్వ అభియాన్ కార్యక్రమానికి ఆయన హాజరై ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలకు సభ్యత్వం నమోదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించి పిఆర్‌సి ప్రకటించాలని, పెండింగ్ బిల్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. సభ్యత్వ అభియాన్‌లో భాగంగా కొండాపూర్, కిష్టాపూర్, గోటూర్ మండలకేంద్రంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులనుకలిసి సభ్యత్వం అందించారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్ష కార్యదర్శులు సురేష్‌బాబు, శేఖర్‌గౌడ్, ఆయాపాఠశాలల ప్రధానో పాధ్యాయులు, రవి వర్మ, తిరుపతయ్య, అశోక్ కుమార్, సికిందర్, చిన్నరాయుడు, మన్మధ్ పాల్గొన్నారు.



సభ్యత్వం అందజేస్తున్న దృశ్యం

## గుడిసెలో నివాసం

- ఆటో నడుపుతూ జీవనం
- అయినా ఇందిరమ్మ ఇల్లు రాలేదు..
- అనర్హుడని ప్రజాపాలన దరఖాస్తు రిజెక్ట్
- గుడిసెలో కాలం వెళ్లదీస్తున్న అబ్దుల్ ఖాదర్ కుటుంబం
- ఇండ్లు ఉన్నోళ్లకే మళ్లీ ఇచ్చారంటూ యన్మోనిపల్లివాసుల ఆరోపణ



ఇల్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న అబ్దుల్ ఖాదర్

**ధన్వాడ, జూలై19, ప్రభాతవార్త:** వారిది నిరుపేద కుటుంబం. ఆధారం లేక ఎలాంటి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. సొంత ఇల్లు లేదు. పూరి గుడిసెలో ఐదుగురు కుటుంబ సభ్యులతో కాలం గడుపుతున్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని గతంలోనూ కొత్త ప్రభుత్వం వచ్చాక ప్రజాపాలనలోనూ దరఖాస్తు చేసుకున్నా ఇల్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు. మండలంలోని యన్మోనిపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్ ఖాదర్ తన భార్య, అమ్మ, ఇద్దరు పిల్లలు కలిపి మొత్తం ఐదుగురు గుడిసెలో నివసిస్తున్నారు. ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నా తనకు ఇల్లు మంజూరు కాలేదని వాపోయాడు. కొన్నేండ్లుగా తడకలతో గుడిసె వేసుకొని నివసిస్తున్నారు. తనకు ఎలాగైనా ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాడు. గతంలోనూ హైదరాబాద్ క్యాబ్ డ్రైర్‌గా పని చేశానని, ప్రస్తుతం ఊర్లోనే ఉంటూ ఆటో నడిపి కుటుంబాన్ని పోషిస్తున్నట్లు చెబుతున్నాడు. తడకలు వేసి కవర్ కప్పి గుడిసేలా ఏర్పాటు చేసుకున్నానని. గాలివానకు ఎక్కడ కూలిపోతుందోనని భయాందోళన చెందాల్సి వస్తుందని చెప్పుకొచ్చాడు. ఇదే విషయమై సెక్రెటరీ బాలస్వామిని వివరవణ కోరగా గతంలో ఇల్లు ఉన్నట్లు ఆన్‌లైన్‌లో చూపిస్తుందని, తమకు ప్రభుత్వం అందజేసిన ఎల్3 లిస్ట్‌లో వారి అమ్మపేరు ఉన్నందునా ఇప్పుడు మంజూరు కాలేదని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా వైఎస్సార్ హయాంలో తాము ఇల్లుకు దరఖాస్తు చేసుకోలేదని ఖాదర్ కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఎక్కడసమస్య ఏర్పడిందో అధికారులలకే తెలియాల్సి ఉన్నది. అయితే అధికారుల పొరపాటు వల్ల ప్రస్తుతం కుటుంబం మాత్రం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



అబ్దుల్ ఖాదర్ నివాసముంటున్న పూరి గుడిసె

### ఇండ్లు ఉన్నవారికే మళ్లీ ఇల్లు..!

మండలంలోని చాలా గ్రామాల్లో ఇండ్లు ఉన్నవారికే మళ్లీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. యన్మోనిపల్లి గ్రామానికి ఇప్పటికే 5 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ముగ్గురికి ఇప్పటికే ఇండ్లు ఉన్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఇండ్లు ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. నిరుపేదలకు గూడు కల్పించాలనే సదుద్దేశంలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మఇండ్ల పథకం లక్ష్యం నీరుగారిపోతుందని ఆరోపిస్తున్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

◆ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శిరీష

**చిన్నచింతకుంట, జూలై 19 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శిరీష తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే రోగాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగాఉంచుకున్నప్పుడే వ్యాధులు దరి చేరవని ఆమె తెలిపారు. విద్యార్థులు భోజనం చేసేముందుతర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. నీటినిల్వ ఉన్నచోట పెట్రోల్, కిరోసిన్, చల్లితే దోమల ఉత్పత్తిని నాశనం చేయవచ్చన్నారు. వేడి చేసిన నీటిని, ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలన్నారు. ఎవరైనా అనారోగ్యాల పాలైతే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో పిహెచ్ఎన్.శోభరాణి, ఏఎన్ఎం పద్మావతి, పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ఐక్య పోరాటాలతోనే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం

◆ ఎస్‌టియుటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రావు

**ఉప్పునుంతల, జూలై 19 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కావాలంటే ఉపాధ్యాయ సంఘాలు కలిసి సమైక్య పోరాటానికి సిద్ధం కావాలని అప్పుడే ఏకీకృత సర్వీసు సాధించబడతాయని ఎస్‌టి యుటీఎస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం అచ్చంపేట మండలంలోని బ్రాహ్మణపల్లి, ఎద్దు మిట్టతండా, పెద్దతండా, శివారుతండా, కొర్రతండా, చెదురు బావితండా, దర్గాతండా, జయరాంతండాలో మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా ఆయా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడుతూ ఏకీకృత సర్వీసు రూల్స్ సాధించబడితేనే ఎంఈఓ, జేఎల్, డిప్యూటీ డీఈఓ ల పదోన్నతులకుమార్గం ఏర్పడుతుందని, ఇంకా 5 పెండింగ్‌లో ఉన్న డిఏలను, పిఆర్‌సి అమలు, సిపిఎస్ రద్దు వంటి సమస్యలను సాధించవచ్చని ఉపాధ్యాయులకు సూచించారు. ఎస్‌టి యుటిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్ రావుతోపాటు మండల ప్రధాన కార్యదర్శి నారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు కొండా భాస్కర్, సారంగ శ్రీకాంత్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు

## పెబ్బేర్ మున్సిపాలిటీలో పైప్‌లైన్ లీకేజీలు

◆ కలుషిత నీటి వల్ల రోగాల బారినపడుతున్న ప్రజలు

**పెబ్బేరు, జూలై19 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపాలిటీలో రోజురోజుకు పైప్ లైన్ల లీకేజీ ఎక్కువ అవుతుందని, కలుషిత నీటి వల్ల ప్రజలు రోగాల బారిన పడుతూ ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని మున్సిపాలిటీ కలని ప్రజలు ఆరోపిస్తున్నారు. పెబ్బేర్ మెయిన్‌రోడ్ గ్రంథాలయానికి వెళ్లే దారిలో మూలమలుపులో కేర్ ఫార్మసీ మెడికల్ షాప్ ముందు గత 15 రోజుల కింద పైప్లైన్ లీకేజీ అవుతుందని గుంత తీశారు. కానీ పైప్ లైన్ లీకేజీ సెట్ కాక వాటర్ అలానే లీక్ అవుతుందని కాలనీవాసులు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్ లైన్ లీకేజీ కాకుండా పటిష్ట భద్రతతోటి చేయాలని కలుషితం నీరు వల్ల ప్రజలు రోగాల బారిన పడి హాస్పిటల్‌కు తిరగడానికిసరిపోతుందని కాలనీవాసులు ఆరోపించారు. నల్లాలకు నీళ్ల రాక ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారని ఒక గల్లీకి ఒక ట్యాంకర్ వస్తే సరిపోవడం లేదని దాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు త్వరగా పైప్ లైన్ లీకేజీలను సెట్ చేసి నల్లాల ద్వారానే నీరు విడిచేలా చర్యలు తీసుకోవాలని అలాగైతే నీటి కష్టాలుతప్పవని తెలియజేశారు. ఈ విషయాన్ని వార్త ప్రతినిధి మున్సిపల్ ఏఈ చంద్రశేఖర్‌ను చరవాణి సంప్రదించగా పెంటనే మరమ్మత్తులు చేపిస్తానని ఇంకోసారి లీకేజీలు కాకుండా పటిష్టంగా చేస్తామని తెలియజేశారు.



కేర్ ఫార్మసీ ఎదుట లీకేజీ అవుతున్న పైప్‌లైన్

## సాతర్లలో తాగునీటి కష్టాలు

25 రోజుల క్రితం కాలిపోయిన పంచాయతీ బోరు మోటర్

**ఇటిక్యాల, జూలై 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సాతర్ల గ్రామంలో 25 రోజుల క్రితం గ్రామానికి చెందిన బోరు మోటర్ కాలిపోగా నేటికీ బోరు మోటర్‌కు రిపేర్ చేయించకపోవడంతో గ్రామ ప్రజలు నీటి కోసం ఎందులో పడుతున్నామని గ్రామ ప్రజలు తెలిపారు. ఒకవైపు బోరు మోటర్ చెడిపోవడం మరోవైపు శుక్ర, శనివారం 2 రోజుల పాటు మిషన్ భగీరథ పథకం ద్వారా వచ్చే నీటి సరఫరా కూడా లేకపోవడంతో గ్రామ ప్రజలు మరింత ఇబ్బందులు పడుతుండగా చెడిపోయిన బోరు మోటర్ రిపేర్ చేయించాలని గ్రామపంచాయతీ అధికారులను అడుగుతున్న పంచాయతీలో బోరు మోటర్ రిపేరు చేయించేందుకు నిధులు లేవనిచెబుతున్నారని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా ప్రభాతవార్తకు వివరించారు. అలాగే మిషన్ భగీరథ నీటి సరఫరా పైప్‌లైన్ పాఠశాలకు లేకపోవడంవలన విద్యార్థు లకు కూడా నీటి కోసం ఇబ్బందులు పడుతు న్నారని మరోవైపు సక్రమంగా మిషన్ భగీరథ నీరు కూడా సరఫరా లేకపోవడంతో గ్రామ ప్రజలు నీటి కోసం చాలా ఇబ్బం దులు పడుతున్నారని జిల్లా సంబంధిత అధికారులు స్పందించి సాతర్ల గ్రామపంచాయతీకి నిధులు కేటాయించి బోరు మోటర్‌ను రిపేర్ చేయించి గ్రామ ప్రజలకు నీటి సరఫరా కల్పించాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా కోరారు.



సాతర్లలో కాలిపోయిన తాగునీటి బోరు మోటర్



సాతర్లలో నీటి కోసం వేచి ఉన్న గ్రామ ప్రజలు

## పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

### డీఈఓకు మధ్యాహ్న భోజన కార్మికుల వినతి

**నారాయణపేట టౌన్, జూలై 19 ప్రభాతవార్త :** గత తొమ్మిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్నం భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని శనివారం డిఇఓ గోవిందరాజులకు యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ మాట్లాడుతూ గత తొమ్మిది నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కోడిగుడ్డు బిల్లులు 11 నెలలుగా పెండింగ్లో ఉన్నాయని గౌరవ వేతనం 18 నెలల ఏరి యాస్ పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. బిల్లులు సకాలంలో ఇవ్వకపోవడం వలన మధ్యాహ్న భోజన కార్మికులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు అధికారులు మెనూ పాటించడం లేదంటూ వేధింపులకు గురి చేస్తున్నారని అక్రమ తొలగిం పులకు పాల్పడుతున్నారని అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న మధ్య బోజన కార్మికులను అక్రమంగా తొలగించడం అన్యాయ మన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల అక్రమ తొలగింపులను ఆపాలని కోరుతూ జులై 22న జిల్లా కలెక్టరేట్ ముందుధర్నా ఉంటుందని తెలిపారు. ధర్నా కార్యక్రమానికి మధ్యాహ్న భోజన కార్మికులంతా వంటలు బంద్ చేసి ధర్నా కార్యక్రమానికి హాజరవుతారని డీఈఓ గోవిందరాజులు వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు జయంతి, యాదమ్మ, మహాదేవమ్మ, రాములమ్మ తదితరులు ఉన్నారు.



డీఈఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో పోస్టుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై19, ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలోని ఏరియా ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (1), సివిల్ అసిస్టెంట్ సర్జన్ (1) పోస్టులను ఒప్పంద ప్రాతిపదికన ఒక సంవత్సరం కాలానికి భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుకున్నట్లు జిల్లా కలెక్టర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల సేవల నాణ్యతపై ఆధారపడి నియామక కాలాన్ని పొడిగించవచ్చని తెలిపారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టు కొరకు అనస్థీషియా / జనరల్ సర్జన్/ఫారెన్సిక్ మెడిసిన్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ పోస్టులో ఎంపిక అయిన వారికి రూ.ఒక లక్ష వేతనం ఉంటుందన్నారు. అదే సివిల్ అసిస్టెంట్ సర్జన్ (1) పోస్ట్‌కు లీతీతీళీ చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని జీతం 52,351/రూ.లుచెల్లించడం జరుగుతుందని తెలిపారు. 01.07.2025 నాటికి అభ్యర్థుల కనీస వయస్సు 18 సంవత్సరాలు, గరిష్ఠ వయస్సు 46 సంవత్సరాలు కలిగి ఉండాలి. ఎస్సీ, ఎస్టి, బీసీలకు 5 సంవత్సరాలు, మాజీ సైనికులకు 3 సంవత్సరాలు (సైన్యంలో చేసిన సేవ కాలానికి అదనంగా) దివ్యాంగులకు 10సంవత్సరాలు వయో పరిమితి సడ లింపు ఉంటుందని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారం స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారాసూపరింటెండెంట్, జిల్లా హెడ్ క్వార్టర్, ఏరియా ఆసుపత్రి, జడ్చర్లకు జూలై 28లోపు పంపాలని తెలిపారు. గడువు ముగిసినతర్వాత వచ్చిన దరఖాస్తులు తిరస్కరించబడతాయని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ ను సంప్రదించాలని సూచించారు.

## అతిథి అధ్యాపకులకై ధరకాస్తులు ఆహ్వానం

**బిజినేపల్లి, జూలై19 ప్రభాతవార్త:** పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్)లో 2025 ,2026 విద్యా సంవత్సరానికి డిగ్రీ విద్యార్థులకు తరగతులు భోధించేందుకు అతిథి అధ్యాపక పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులనుఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.రాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, పొలిటికల్ సైన్స్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ కంప్యూటర్ అప్లికేషన్స్ సబ్జెక్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 22 మంగళవారం లోపు కళాశాలలో సాయంత్రం 4 గంటల వరకు పూర్తి బయోడటాతో సర్టిఫికెట్లు ఒక జత జిరాక్స్ ప్రతులను స్వయంగా అందజేయాలని తెలిపారు. పిజిలో 55 శాతం పర్సెంటేజీ కలిగి ఉండి పిహెచ్‌డి, నెట్, సెట్‌తో పాటు బోధనా అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో 10 సీట్లు ఖాళీ

**మద్దూర్, జూలై19 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండలపరిధిలోని పెదిరిపహాడ్ కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో ఎంపీసీ గ్రూపు మొదటి సంవత్సరంలో పది సీట్లు ఖాళీగా ఉన్నాయనికళాశాల ప్రిన్సిపాల్ గౌరమ్మఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి చదివిన బాలికలు సోమవారం రోజులోగా అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీరంగాపూర్, జూలై 19 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం బైపిసి విభాగం నందు 5 ఖాళీలు, అదవిధంగా ఎంపీసీ విభాగం నందు 10 ఖాళీగా ఉన్న సీట్లకు అర్హులైన విద్యార్థినీలు సోమవారం కేజీబీవీ శ్రీరంగాపూర్‌లో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నందున ఆసక్తిగల విద్యార్థినిలు నేరుగా కేజీబీవీ విద్యాలయానికి, లేదా ప్రత్యేక అధికారి జి.వాణి 7013468214 నెంబర్‌ను సంప్రదించాలని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొనడం జరిగింది.

## నేడు మెగా రక్తదాన శిబిరం

**ఊట్కూర్, జూలై19 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఊట్కూరు శక్తి ఫౌండేషన్ కార్యాలయం పంచ్ మజీద్ మెయిన్ బజార్ దగ్గర 5వవార్షికోత్సవం సందర్భంగా ఉచిత రక్త పరీక్షలు బ్లడ్ గ్రూప్ టెస్ట్, బ్లడ్ షుగర్ టెస్ట్, హిమోగ్లోబిన్ టెస్టులు చేస్తామన్నారు. ఆదివారం ఉదయం 09:00గం.ల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు శిబిరాన్ని నిర్వహిస్తామ న్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచు కోవాలని శక్తి ఫౌండేషన్ అధ్యక్షులు చింతన్ పల్లి శివప్రసాద్‌రెడ్డి, అబ్దుల్ మునీర్ పర్దే క్యాంపు నిర్వాహకులు తెలియజేశారు.

## విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**వెల్దండ, జూలై 19 ప్రభాతవార్త:** విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత స్థాయిలో రాణించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మండల పరిధిలోని గానుగట్టుతండాలో శనివారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తన సొంత ఖర్చులతో లచ్చిరాంనాయక్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రజనీకాంత్, నాయకులు మాధవి నాయక్, చిన్న, రాజునాయక్, బాలునాయక్, వెంకట్ నాయక్, రామునాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## నూతన ఎంపీడీవోగా ఎస్.సాయి ప్రకాష్ బాధ్యతలు స్వీకరణ


నూతన ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన ఎస్. సాయి ప్రకాష్

**మల్దకల్ జూలై 19, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం నూతన ఎంపీడీవో గా ఎస్ సాయి ప్రకాష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాకను ఎంపీడీవో సిబ్బంది, సూపరిడెంట్ పెద్ద నరసన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాశ్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి, టైపిస్ట్ రెహమాన్, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సుస్వాగతం పలికారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం కు బదిలీవెళ్లారు. ఆయన స్థానంలో నారాయణ పేట జిల్లా ధన్వాడ మండలం నుంచి బదిలీలలో భాగంగా మల్దకల్ మండలం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు విధులలో పారదర్శకంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి అంటూ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకై బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేయిస్తూ చర్యలు చేపట్టాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మనమందరం వీధులలో అలసత్యం వహించకుండా సమయానికి కార్యాలయాలకు వెళ్లేలా చూసుకోవాలని ఎంపీడీవో ఎస్ సాయిప్రకాష్ తెలిపారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



విద్యార్థులకు బూట్లు, స్కూల్ బ్యాగులను అందజేస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, జూలై19 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతలలో శనివారం ప్రాథమిక బాలుర, బాలికల పాఠశాల విద్యార్థులకు మర్యాద ఫౌండేషన్ వారి సహకారంతో విద్యార్థులకు బూట్లు,స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. మర్యాద ఫౌండేషన్ వ్యవస్థాపకులు మర్యాద రుక్మారెడ్డి తమ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి అమెరికాలో స్థిరపడ్డారు. గ్రామస్థాయిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించడంతో ఆదర్శంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు తన వంతుగా సహకారాన్ని అందిస్తూ విద్యా ద్వారానే మెరుగైన జీవితాన్ని పొందవచ్చని భావించి తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలకు సహాయ సహకారాలు అందించాలని పే బ్యాక్‌టుది సొసైటీలో భాగంగా విద్యార్థులకు 70వేలతో 166 మంది విద్యార్థులకు ఉచితంగా స్కూల్‌బ్యాగులు, బూట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం సహకారం అందిస్తున్న మర్యాద ఫౌండేషన్ వ్యవస్థాపకులు మర్యాద రుక్మారెడ్డి అందించిన సహకారం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. తమకు మర్యాద ఫౌండేషన్ వారి నుంచి బూట్లు, స్కూల్ బ్యాగులను అందుకున్న విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ హెచ్ఎంల సంఘం అధ్యక్షుడు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టఅనంతరెడ్డి,ప్రాథమికబాలుర, బాలికల పాఠశాల హెచ్ఎంలు ఎం.శ్రీనివా సులు, బిచ్యానాయక్, మర్యాదకృష్ణారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరు శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేడమోని భాస్కర్, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీత, రామచంద్రారెడ్డి, లక్ష్మి, జయప్రద, ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీ గేట్ చైర్మన్‌గా మహేష్ కుమార్ నియామకం


నియామక పత్రం అందుకుంటున్న మహేష్ కుమార్

**గద్వాల టౌన్,జూలై 19, ప్రభాతవార్త:** తెలంగాణ గేట్ వే ఫర్ అడాప్టివ్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ (టీ గేట్) కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా చైర్మన్‌గా పి మహేష్ కుమార్ నియమితులయ్యారు. ఉత్తర్వుల ప్రతిని ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌వివి సత్యనారాయణ ఆయనకు అందజేసి అభినందించారు. కమిటీ కన్వీనర్‌గా ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఎస్‌వివి సత్యనారాయణ , కమిటీ సభ్యులుగా జిల్లా ఉపాధి కల్పన అధికారి డాక్టర్ ప్రియాంక, ప్రభుత్వ ఐటిఐ ట్రైనింగ్ ఆఫీసర్ మహమ్మద్ కలీమ్ వ్యవహరించనున్నారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించేందుకు కమిటీ పని చేయనుందని వారు తెలిపారు.

## 23న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి


మాట్లాడుతున్న పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ నాయకులు

**నారాయణపేట టౌన్, జూలై19 ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 23న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.సాయికుమార్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరహరి అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేయడం సరైనది కాదన్నారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న విద్యాసంస్థలకు గత సంవత్సరాల తరబడి రావలసిన స్కాలర్‌షిప్,ఫీజు రియంబర్స్మెంట్ 8000 వేల కోట్ల బకాయిలో పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎవరికి వారే ఇష్టానుసారంగా ఫీజుల దందా చేస్తున్నారని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్య సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలి. తదితర డిమాండ్స్‌పైన జూలై 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. ఈ బంద్‌కు విద్య సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు మేధావులు సహకరించే విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులుగౌస్, వెంకటేష్, పవన్, మహేష్,సురేష్‌తో బాటు తదితరులు ఉన్నారు.

## ఎకరంకు కోటి రూపాయలు ఇవ్వాలి

- రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్


మాట్లాడుతున్న రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్

**నారాయణపేట టౌన్, జూలై 19 ప్రభాతవార్త:** నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితులకు ఎకరంకు కోటి రూపాయలు ఇచ్చిన తక్కువేనని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ అన్నారు. శనివారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న భూ నిర్వాసితుల దీక్షలక మద్దతు తెలిపి మాట్లాడుతూ ఈ జిల్లాకు చెందిన మంత్రి వాకిటి శ్రీహరి స్పందించాలని బహిరంగ మార్కెట్ ధరలకనుగుణంగా న్యాయమైన పరిహారం అందించే విషయంలో ముఖ్యమంత్రితో మాట్లాడాలని కోరారు. ముఖ్యమంత్రి కూడా తన సొంత నియోజక వర్గంలో భూనిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించాలన్నారు. రింగ్ రోడ్డుకు, నేషనల్ హైవేలకు ఖమ్మం, భువనగిరి, సంగారెడ్డి జిల్లాలో 50లక్షలు 60 లక్షల మేర పరిహారం అంది స్తుంటే సీఎం సొంత నియోజకవర్గంలో కేవలం 14 లక్షలు పరిహారం అని ప్రకటించడం అన్యాయ మన్నారు. న్యాయమైన పరిహారమందే దాకా రైతు సంఘం సంపూర్ణ మద్దతుగా ఉంటుందని తెలిపారు. ఈ దీక్షలలో భూ నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రామిరెడ్డితో బాటు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మశ్చందర్, గోపాల్, బాల్‌రామ్, అంజిలయ్యగౌడ్, ఆంజనేయులు, ధర్మరాజు రిలే దీక్షలో ఉట్కూర్ రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని గోపాల్‌పేట..

- అస్తవ్యస్తంగా రోడ్లు, డ్రైనేజీలు
- శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాలలు
- ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి అన్ని విధాల అభివృద్ధి చేయాలి
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్


శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను పరిశీలిస్తున్న రాచాల

**వనపర్తి, జూలై 19 ప్రభాతవార్త:** అభివృద్ధికి నోచుకోని గోపాల్ పేటపై స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి అన్ని విధాలా అభివృద్ధి చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. శనివారం గోపాలపేటమండల కేంద్రంలోని కోదండ రామస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ప్రజలతో కలిసి బీసీ హాస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్టాండ్, గ్రంథాలయం, ప్రాథమిక పాఠశాల, టైనీ టోయ్స్ హై స్కూల్, సంత జరిగే స్థలాన్ని పరిశీలించి తహసిల్దార్ కార్యాలయం వరకు ఉదయపు నడక సాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో డ్రైనేజీవ్యవస్థ సరిగ్గా లేదని, రోడ్లు కూడా అస్తవ్యస్తంగా ఉన్నాయని, వెంటనే రోడ్లు వేసి డ్రైనేజీలు నిర్మించాలన్నారు. ప్రాథమిక పాఠశాల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని వాటి స్థానంలో కొత్తభవనాలు నిర్మించాలని కోరారు. బీసీ వసతి గృహాలు


అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న రాచాల బృందం

అద్దె భవనాల్లో నడుస్తున్నా యని, విద్యార్థుల సౌకర్యార్థం శాశ్వత భవనాలు నిర్మించాలన్నారు. మండల కేంద్రంలో టైనీ టోయ్స్ అనే ప్రైవేట్‌పాఠశాల నిబంధ నలకు విరుద్ధంగా నడుస్తు న్నప్పటికీ విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులను ఒకే గదిలో కూర్చోబెట్టి బోధిస్తుండటంపై మండల విద్యాశాఖ అధికారికి ఫోన్లో ఫిర్యాదు చేయగా సిబ్బందిని పంపి షోకాజ్ నోటీసులు జారీ చేసి పాఠశాలపై చర్యలు తీసుకుంటామ న్నారు. రెవెన్యూ కార్యాలయ ఉద్యోగులు డబ్బులు ఇవ్వనిదే ఏ పని చేయడం లేదని, సమయపాలన కూడా పాటించటం లేదని, అదేవిధంగా కార్యాలయ ఆవరణలో ఉన్నటువంటి ఆధార్‌సెంటర్ ప్రతిరోజూ తెరవటం లేదని స్థానిక ప్రజలు రాచాల దృష్టికి తీసుకు రాగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదని, తీరు మార్చు కోకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. నూతనంగా మంజూరైన వ్యవసాయ మార్కెట్ రైతులకు అనువుగా ఉండే చోట త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. బుద్ధారం రిజర్వాయర్, గొల్లపల్లి రిజర్వాయరుకు త్వరితగతిన అనుమతులు తెచ్చి నిర్మాణం ప్రారంభించాలని, అప్పుడే రెండు పంటలకు సరిపడా సాగునీరు కేఎల్ఐ ద్వారా అందుతుందన్నారు. వనపర్తి మున్సిపాలిటీలో విలీనమైన నర్సింగా యపల్లికి పోలీస్ స్టేషన్ పరిధి ఇంకా గోపాల్‌పేటలోనే ఉంది. దాన్ని వనపర్తి రూరల్ పరిధిలోకి మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్, బీసీ పొలిటికల్‌జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివిగౌడ్, రైతు విభాగం అధ్యక్షుడు పాండురంగ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఉమ్మడి మండల కన్వీనర్ హనుమంతు, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్‌నాయుడు, కన్వీనర్ నరసింహ యాదవ్,శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్రసాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, రాఘాలఎల్లగౌడ్, రవిసాగర్, ప్రసాద్ గౌడ్, యశ్వంత్, రవి నాయుడు, రాందాస్ నాయక్ పాల్గొన్నారు.

## తెలంగాణ నీటి వాటా తేల్చేవరకు బనకచర్ల అడ్డుకుంటాం


మాట్లాడుతున్న బిఆర్ఎస్‌వి నాయకులు

**నారాయణ పేట, జూలై 19 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా కేంద్రంలో స్థానిక శ్రీ సాయి జూనియర్ కాలేజీలో విద్యార్థుల అవగాహన కల్పించడం జరిగింది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్లగోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రం 200 టీఎంసీల నీటి వాటా కోల్పోయే పరిస్థితిని, కాంగ్రెస్, బీజేపీ,టిడిపి పార్టీలు తెలంగాణ ప్రాంత ప్రజలకు చేస్తున్న అన్యాయన్ని బిఆర్ఎస్వీ కరపత్రాల ద్వారా వివరించడం జరిగింది. బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి కాలేజీ ప్రతి విద్యార్థికి వివరించి చైతన్యం చేయాలని నేటినుండి కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. అందులో బాగంగా పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల గోదావరి జలాలను రాయల సీమకు తరలించడం కోసంఏపీ నిర్మించతలపెట్టిన అక్రమ ప్రాజెక్ట్ పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టు గోదావరి, కృష్ణా నదుల యాజమాన్య బోర్డులు, కేంద్రం జలసంఘం, అనుమతులు లేకుండా..అపెక్స్ కౌన్సిల్‌లో చర్చ జరగకుండా ప్రాజెక్టు నిర్మించ కూడదు. కాని ఏపీ సీఎం చంద్రబాబు ఇవేవీ లెక్కచేయకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపునర్విభజన చట్టాన్నితుంగలో తొక్కుతూ బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నాడు. ఈ అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన బిజెపి అడ్డుకోకపోగా పూర్తి సహకారం అందిస్తున్నది. ప్రాజెక్టుకు కావాల్సిన నిధులు కూడా సమకూరుస్తున్నది. తెలంగాణ నీటి హక్కులు కాపాడాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ చంద్రబాబుకు, లొంగిపోయి లోపాయకారిగా సహకరిస్తున్నాడు. ఢిల్లీ వేదికగా హైలెవల్ కమిటీకి ఒప్పుకుంటూ సీఎం రేవంతు పెట్టినసంతకం తెలంగాణ రైతుల పాలిట మరణ శాసనం కానున్నది. ఇప్పుడు గనక మనం మేలుకోనకపోతే తెలంగాణ శాశ్వతంగా నష్టపోతుంది. కండ్లముందు గోదావరి పారుతున్నా మన పొలాలను తడుపుకోలేని పరిస్థితి మళ్ళీ దాపురిస్తుంది. కోటి జనాభాకుపైగా ఉన్న హైదరాబాదుసుహానగరంలోని ప్రజలకు తాగు నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది. తెలంగాణ రైతుకు ఎప్పటికీ ఇకబోర్లే దిక్కయితయి ఆత్మహత్యలే శరణ్యం అయితయి. అటువంటి పరిస్థితి రాకుండా అడ్డుకోవాల్సిన భాధ్యత ప్రతి విద్యార్థి పైనా ఉంది వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు కోరం శివరాజ్ రెడ్డి. నరేష్ కుమార్,సంజీవ్ రెడ్డి, మిగతా విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## హత్యకు కుట్ర చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- రియల్ ఎస్టేట్ వ్యాపారి బాలునాయక్


మాట్లాడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి బాలునాయక్

**బాలానగర్, జూలై 19 ప్రభాతవార్త :** తన హత్యకు ప్రణాళికలు రచించిన బిజెపి నాయకుడు సభావాత్ శ్రీనివాస్ నాయక్ అలియాస్ సేవాలాల్ శ్రీనును కఠినంగా శిక్షించాలని మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి బాలు నాయక్ డిమాండ్ చేశారు. బాలానగర్ మండలంలోని చిన్నంగుల గడ్డతండా కస్తూర్బా గాంధీ పాఠశాల వద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారి బాలునాయక్ పై 6 మంది గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి ఢీ కొట్టి, మారణాయు ధాలతో దాడి చేసి చంపే ప్రయత్నం చేశారు. దాడి నుంచి తప్పిం చుకొని ఓ ఇంట్లో తల దాచుకొని ప్రాణాలతో బాలు నాయక్ బయటపడ్డ సంగతి తెలిసిందే. హత్యాయత్నంకు ప్రణాళికలు రచించి, దాడి చేసిన వారిలో ఈ నెల 17వ తేదీన పోలీసులు ఏడుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బిజెపి పార్టీకి చెందిన రాష్ట్ర నాయకులు ఇద్దరూ, మరో ఎనిమిది మంది హైదరాబాద్‌కు చెందిన రౌడీ షీటర్లతో కలిసి తనను హత్య చేసేందుకు కుట్రపన్నారని,ఆబిజెపి నాయకులకు ఇతర నాయ కులు ఎవరు సహకరించొద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## పంటల చీడపీడల నివారణకు మందులు పిచికారి చేయాలి

- జిల్లా వ్యవసాయ అధికారి అంజనేయులు

**ఖిల్లాగణపురం, జూలై 19, ప్రభాతవార్త;** వ్యవసాయ అధికారుల సూచనల మేరకు వరి మొక్కజొన్న పత్తి పంటలపై చీడపీడల నివా రణకు మందులు పిచికారి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి అంజనేయులు గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని మలికిమ్యాన్ పల్లి అల్లమాయపల్లి రోడ్డు మీ తండా పలు గ్రామాలలో వరి పత్తి మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఎరువులు పంటలకు తగు మోతాదులో వాడాలని యూరియా, అడుగుపిండి ఎక్కువ మోతాదులో వాడితే పంట దిగుబడి తగ్గడంతో పాటు వ్యవసాయ పొలంపాడవుతుందని రైతులకు చెప్పారు. మండలంలోని పిఎసిఎస్ తోపాటు గ్రోమోర్ కేంద్రం పలువురు ప్రైవేటు ఎరువుల యజమానుల షాపులను తనిఖీ చేశారు. మండలంలో రైతులకు సరిపడ డీఏపీ యూరియా అందుబాటులో ఉన్నాయని ఎరువులను బ్లాక్‌లో ఉంచి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే డీలర్లపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మల్లయ్య, ఏఈఓ లు బాలరాజు,పవన్ కళ్యాణ్ ఆయాగ్రామాల రైతులు పాల్గొన్నారు.


రైతులకు సూచనలు ఇస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

## గిరిజకు మంత్రి వాకిటి శ్రీహరి సన్మానం


గిరిజను సన్మానిస్తున్న మంత్రి శ్రీహరి

**మక్తల్ టౌన్, జూలై 19 ప్రభాతవార్త :** జిల్లాలో మొన్న జరిగిన జాతీయ సైక్లింగ్ పోటీలు మహబూబ్‌నగర్‌లో జాతీయ సైక్లింగ్ పోటీల విభాగంలో ఖేలో ఇండియా సీనియర్ విభాగంలో నేరడగంకు చెందిన జిఎన్ఎమ్ గిరిజ సైక్లింగ్ పోటీలలో గెలుపొందడం జరిగింది. దానికి గుర్తింపు గాను మంత్రి వాకిటి శ్రీహరి తన నివాసంలో ప్రమాణ పత్రం అందజేస్తూ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేరడుగం గ్రామ మాజీ సర్పంచ్‌అశోక్‌గౌడ్ సిఆర్‌పి ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


ఎల్ఓసీ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

**వెల్దండ, జూలై 19 ప్రభాతవార్త:** పేద ప్రజల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని బండోనిపల్లి గ్రామ పంచాయతీకి చెందినఇస్లావత్ రాజుకు రూ.3.50లక్షల ఎల్ఓసి చెక్కును హైదరాబాదులో తన నివాసంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన వారికి ఆసుపత్రి వైద్య ఖర్చులకు గాను సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఊరట నిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాయితీ సురేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బాలికల వసతి గృహంలో నీటి సమస్యను తీర్చాలి

**వెల్దండ, జూలై 19 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని మాడల్ పాఠశాల చెందిన వసతి గృహంలో కొన్ని రోజుల నుండి నీటి కటకటా ఏర్పడి విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం మండలాధ్యక్షుడు రేణుకుంట్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏబీవీపీ నాయకులు అక్కి వంశీతో కలిసి ప్రతి గృహాన్ని పరిశీలించారు. విద్యార్థినిలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతిగృహంలో మోడల్ జూనియర్‌కళాశాల పాఠశాల విద్యార్థినీలు నేటి సమస్యకు ప్రతిరోజు నుండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రైవేట్ ట్యాంకర్‌తో నీళ్లు పోసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారాన్ని చూపెట్టలేకపోతున్నారని, వెంటనే నీటి సమస్యలను పరిష్కరించాలని, లేదంటే ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో శివ చరణ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## రేపు రేషన్ కార్డుల పంపిణీ

**ఉప్పునుంతల, జూలై19 ప్రభాతవార్త:** రేపు సోమవారం అచ్చంపేట పట్టణంలోని మినీ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో భాగంగా ఉప్పునుంతల మండలానికి మంజూరైన 1592 రేషన్ కార్డులను రాష్ట్రమంత్రుల చేతుల మీదుగా కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని,కొత్తగా మంజూరైన 456రేషన్ కార్డులు, 1136 కుటుంబ సభ్యులను కొత్తగా చేర్చిన కార్డులను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ఎన్టీఆర్ స్టేడియంలో పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ప్రమీల తెలిపారు. రేషన్‌కార్డ్‌లతో పాటు, కుటుంబ సభ్యులను చేర్చిన అడిషన్ కార్డులుపంపిణీ చేయడం జరుగుతుందని లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని తహసీల్దార్ ప్రమీల కోరారు.

## శ్రీతిమ్మప్ప స్వామిని దర్శించుకున్న నూతన ఎంపీడీవో

**మల్దకల్ జూలై 19, ప్రభాతవార్త:** మల్దకల్ మండల కేంద్రంలో ఆదిశిలా క్షేత్రం శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవా లయాన్ని శనివారం మల్దకల్ మండలం నూతన ఎంపీడీవో ఎస్ సాయి ప్రకాష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ సత్య చంద్రారెడ్డి ఆయనకు స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రం బహుకరించారు. వీరి వెంట సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నివారణ కేంద్రం నిర్వహణకు దరఖాస్తులు

**గద్వాల టౌన్ , జూలై 19, ప్రభాతవార్త:** గద్వాల జిల్లాలో మత్తు పదార్థాల వ్యసన నివారణ కేంద్రమును (డ్రగ్ డి అడిక్షన్ సెంటర్) ఏర్పాటు చేయుటకు అర్హత గల స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ రవాణాకు అనుకూలంగా ఉంటూ పునరావాసం, చికిత్స, సమావేశ మొదలైన వసతులు కలిగిన 333 గజాల సొంత లేదా ఉచిత భవనసౌకర్యాలతో ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన సంస్థలు పోర్టల్ నందు దరఖాస్తు చేసుకునే తేదీని జూన్ 30 నుండి జులై 31 వరకు పొడిగించినట్లు తెలిపారు. కేంద్ర నిర్వహణక్ట ద్వారా నిధులు మంజూరు చేయబడతాయని అన్నారు. దరఖాస్తు తో పాటు ధృవ పత్ర కాపీలను జతపరిచి జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం రూం. నెం.33 నందు సమర్పించాలని వారు కోరారు.

## నేడు కాలగమనం పుస్తకావిష్కరణ

**ఉప్పునుంతల, జూలై19ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయులు ప్రముఖ కవి ఎంఏ గఫార్ రచించిన కాలగమనం కవిత సంపుటిని ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. ఈ కవితా సంపుటిని అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని వారు తెలిపారు. పుస్తకావిష్కరణ అనంతరం పాలమూరు కవుల చేత కవి సమ్మేళనకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి నల్లమల్ల ప్రాంత కవులు, సాహిత్య అభిమానులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## జిల్లాలోని ఎరువుల నిల్వలు

**గద్వాల టౌన్,జూలై19, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలోని నిల్వ వున్న ఎరువుల స్టాక్ వివరాలను టెక్నికల్ ఏ ఓ చంద్ర శేఖర్ తెలిపారు. ప్రస్తుతం యూరియా 8931మెట్రిక్ టన్నులు, డిఏపి 1873 మెట్రిక్ టన్నులు, ఎంఓపీ 964, మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పి 799 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 18735 మెట్రిక్ టన్నుల నిల్వ ఉందని తెలిపారు. జిల్లాలోని రైతులకు కావాల్సిన ఫర్టిలైజర్ అందుబాటులో ఉందని, ఈ స్టాక్ సెప్టెంబర్ 15 వరకు సరఫరా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వున్న స్టాక్ తరిగిన ఆగస్టు నుండి సెప్టెంబర్ 15 లోపు మళ్ళీ స్టాక్ వచ్చే అవకాశాలు ఉన్నాయని వారు తెలిపారు.

## కేజీబీవీలో ఇంటర్మీడియట్ ప్రారంభం

**ఖిల్లాగణపురం, జూలై 19, ప్రభాతవార్త;** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో 2025, 26ఇంగ్లీష్ మీడియం ఇంటర్మీడియట్ ప్రారంభించామని పదవతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ కూడా ఏర్పాటు చేశామని ప్రతి సోమవారం స్పాట్ అడ్మిషన్లు ఉంటాయని ఇప్పటికే 50 శాతం వరకు విద్యార్థులు అడ్మిషన్ పొందారని, మిగిలిన సీట్లకు కూడా విద్యార్థులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ లలిత తెలిపారు.

## కర్ణాటక మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

**మాగనూర్, జూలై19 ప్రభాతవార్త:** కర్ణాటక మద్యం, మత్తు పదార్థాలు తెలంగాణలో విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు అన్నారు. నారాయణపేట జిల్లా, మాగనూర్ మండలం ఉజ్జల్లి గ్రామంలో శనివారంమహబూబ్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధాకర్ ఆదేశాల మేరకు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. అదే గ్రామానికి చెందిన చాకలి భీమేష్ ఇంట్లో కర్ణాటక రాష్ట్రానికి సంబంధించిన 15ప్యాకెట్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ తనిఖీలో సీఐ అనంతయ్య, ఎస్సై శిరీషతో పాటు సిబ్బంది ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**దామరగిద్ద, జూలై19 ప్రభాతవార్త :** మండల పరిధి అన్నాసాగర్ గ్రామానికి చెందిన బోయిని రాములుకు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఎస్.రాజేందర్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. ఇటీవల బోయిని రాములు అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందాడు. దీంతో ఆయన సీఎంఆర్ఎఫ్‌దరఖాస్తు చేసుకోగారూ.54వేలు నిధులు మంజూరయ్యాయి. శనివారం లబ్దిదారునికి బి ఆర్ ఎస్ జిల్లా కేంద్రం దగ్గర చెక్కును అందజేశారు. చెక్కుల అందించడంలో అన్ని విధాలుగా సహకరించిన మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డికు మెన్స్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్ సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పంచాయతీ ఉద్యోగుల హక్కులకై పోరాడుదాం

**చిన్న చింతకుంట, జూలై 19 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఉద్యోగుల హక్కులకై పోరాటం చేస్తామని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షులు గోగు లక్ష్మయ్య తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏడు గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘాల కలిసి జిల్లా జేఏసీ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జేఏసీ జిల్లా అధ్యక్షులుగా గోగు లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా కురుమన్న, ప్రధాన కార్యదర్శిగా ప్రసన్నకుమార్, సహాయ కార్యదర్శిగా వెంకటేష్, కోశాధికారిగా శివకుమార్, ప్రచార కార్యదర్శిగా బద్రినాయక్‌లతోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలపై పోరాడుతామన్నారు.

# స్వామినాథన్ సిఫారసులకనుగుణంగా మద్దతు ధరలు నిర్ణంచాలి

■ నూతన వ్యవసాయ మార్కెట్ విధాన బిల్లును రద్దు చేయాలి
■ అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి



మాట్లాడుతున్న ఎఐయుకెఎమ్ఎస్ నాయకులు

**ఊట్కూర్, జూలై 19 ప్రభాతవార్త:** అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్)మక్తల్ డివిజన్ ప్రథమ మహాసభ ఊట్కూరు మండల కేంద్రంలో వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించుకోవడంజరిగింది. ఈ సభలను సిపిఐ, ఎంఎల్ మాస్ లైన్ మక్తల్ డివిజన్ కార్యదర్శి అబ్దుల్ సలీం ప్రారంభించారు. ముఖ్య వక్తగా హాజరైన అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి మాట్లాడుతూ దేశంలో రైతుల పండించిన పంటలకు స్వామినాథ సిఫారసులకు అనుగుణంగా మద్దతుధరలు నిర్ణయించి గ్యారెంటీ చట్టం చేయాలన్నారు. 2014లో బిజెపిపార్టీ తాము అధికారంలోకి వస్తే స్వామినాథ సిఫారసులకు అనుగుణంగా రైతులు పండిస్తున్న పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి వాటి అమలుకై మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేస్తామని, 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేసి రైతులను ధనవంతులుగా మారుస్తానని చెప్పారు. రైతులు తమ పంటలను నిలువ చేసుకొని మార్కెట్లో తమకు గిట్టుబాటు ధరకు అమ్ముకునే వెసులుబాటు కల్పించి మార్కెట్లో దళారీ వ్యవస్థను లేకుండా చేస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులకుగుదిబండగా మార్చారు. దేశ రైతాంగం కార్పొరేట్ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఢిల్లీ కేంద్రంగా ఉద్యమించి సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణ కోరుతూ నల్లచట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. రైతు సంఘాల డిమాండ్ మేరకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. వీటిని అమలు చేయకపోగా దొడ్డిదారిన మళ్లీ కార్పొరేట్ అనుకూలమైనటువంటి నూతన జాతీయ మార్కెట్ విధాన బిల్లును ఆమోదింప చేసుకోవడం జరిగిందన్నారు. దేశంలో దాదాపు 54 శాతం ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలో నట్టే విధంగా నరేంద్ర మోడీ విధానాలు ఉన్నాయని వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. అనంతరం అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) మక్తల్ డివిజన్ కమిటీ అధ్యక్షులుగా వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా జి కృష్ణయ్య, చంద్రాములు, ప్రధానకార్యదర్శిగా ఆనంద్, సహాయం కార్యదర్శులుగా అంజప్ప, వెంకటేష్, 14 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జులై 25న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగు జిల్లా మహాసభలను రైతులు, ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా అధ్యక్షులు కిరణ్, అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా అధ్యక్షుడు భగవంతు, నాయకులుచెంద్రములు,అంజప్ప, బాబు, ఎఐయుకెఎమ్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నప్ప, కంకరాయుడు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ


సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

**మానవపాడు, జూలై19 ప్రభాతవార్త:** సీఎం సహాయనిధి పేదలకు ఒక వరంలాంటిదని ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు. శనివారం కర్నూలు పట్టణంలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 69 లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.19,57,000 లక్షల చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులుజల్లాపురం కర్ణ సింహారెడ్డి, వరప్రసాద్, సామాజిక కార్యకర్త శాంతకుమార్, జల్లాపురం మాజీ సర్పంచ్ రాం భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య భూముల రక్షణకు ప్రభుత్వాలు చొరవ చూపాలి

### పడాకుల బాలస్వామి ప్రచార ప్రముఖ్ విశ్వహిందూ పరిషత్

**నారాయణపేట టౌన్, జూలై19 ప్రభాతవార్త:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రాములవారి భూముల రక్షణకు రెండు తెలుగు ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని పడకుల బాలస్వామి ప్రచార ప్రముఖ్ విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర నాయకులు శనివారం ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముడి పేరుపై ఉన్న భూముల రక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాములవారి గోశాల ప్రహరీ గోడ నిర్మాణానికి అడ్డంకులు తొలగించాలని, గోశాల నిర్మాణాన్ని అడ్డుకుంటున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 2018 నుంచి దేవాలయానికి చెల్లించాల్సిన కౌలు డ్యామేజింగ్ చార్జెస్ వెంటనే చెల్లించాలన్నారు. పురుషోత్త పట్నంలోని రామయ్య భూములపై పూర్తి హక్కులు భద్రాద్రి దేవస్థానంకే చెందుతాయన్నారు.పాలకులు రాజకీయాలకు అతీతంగా స్పందించి, దేవాలయ భూములు కాపాడాలన్నారు. భద్రాద్రి రాముల వారి అంగుళం భూమి కూడా వదులుకోవడానికి విశ్వహిందూ పరిషత్ సిద్ధంగా లేదని హెచ్చరించారు. కబ్జాదారుల నుంచి దేవాలయ భూములకు రక్షణ కల్పించాలని తెలుగు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భద్రాద్రి రామాలయం ఈవో పై దాడి జరిగి రోజులు గడుస్తున్నా కూడా పాలకులు పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.ఆలయ అధికారులపైదాడులు చేస్తే విశ్వహిందూ పరిషత్‌సహించబోదన్నారు. రాములవారి భూములను కాపాడేందుకు తమ సంస్థ భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తుందని స్పష్టం చేశారు.

## తీవ్ర అసంతృప్తిలో తెలంగాణ రాష్ట్ర డిగ్రీ అతిథి ఆధ్యాపకులు

**నారాయణపేట, జూలై 19 ప్రభాతవార్త:** గత కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పని చేస్తున్నటువంటి 1940 అతిథి అధ్యాపకులకు ఈ సంవత్సరం కంటిన్యూషన్ పాత వారి కొనసాగింపు ఆర్డర్ కాకుండా సిసిఈ ద్వారా మళ్లీ జారీ చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర డిగ్రీ అతిథి అధ్యాపకుల తాత్కాలిక నియామక నోటిఫికేషన్ రావడంతో వీరు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు. గత ప్రభుత్వమే అతిథి అధ్యాపక నియామకంలో ఆలస్యం చేసి యూనివర్సిటీ క్యాలెండర్ ప్రకారం సెమిస్టర్‌కు 90 రోజులు బోధించాల్సిన పని దినాలలో సగం రోజులు మాత్రమే అతిథి అధ్యాపకులను నియమించుకొని వారిచేత వెట్టి చాకిరీ చేయించుకొని తిరిగి ఆ విద్యా సంవత్సరం ముగియకుండానే యూనివర్సిటీ ఆల్మానాక్ పేరుతో చివరి పనిదినం రోజు వీరిని తొలగించడం చేసింది. ప్రజా ప్రభుత్వం అనే పేరుతో అధికారాన్ని చేపట్టిన ఈ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో అతిథి అధ్యాపకులకు గౌరవ వేతనం కింద సుమారు 50 వేల రూపాయలు ఇస్తామని చెప్పి గత ప్రభుత్వము మాదిరిగానే నోటిఫికేషన్ ఇచ్చి అదే పాత వేతనాన్ని ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ద్వారా జారీ చేయించింది. ఈ సంవత్సరం కూడా ఆ రూ.50వేల వేతనం కూడా రానట్లే,పోనీ గతపదేండ్ల నుండి అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్నటువంటి వీరిని మానవతా దృక్పథంతో తిరిగి విధుల్లోకి తీసుకుంటారని వివిధ సందర్భాలలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఇతర ప్రజాప్రతినిధులకు సెక్రటేరియట్‌కు వెళ్లి ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా కూడా కనికరం లేకుండాపాత పద్ధతిలోనే నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు పాల్గొని ఎన్నికల రోజుల్లో కచ్చితంగా మా సత్తా ఏంటో చూపిస్తామని అతిథి అధ్యాపకులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఈ నోటిఫికేషన్‌పై పునరాలోచించి గత సంవత్సరం పనిచేసినటువంటి అతిథి అధ్యాపకులకు న్యాయం చేయాలని నారాయణ పేట జిల్లా, మద్దూరు, మక్తల్, దన్వాడ డిగ్రీ కళాశాలల అతిథి అధ్యాపకులు ఆవేదన వ్యక్తపరిచారు.

## మాజీ మంత్రి అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పండి

■ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి..అసలు విషయాన్ని తప్పుదోవ పట్టించొద్దు
■ జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు

**జడ్చర్ల, జూలై19, ప్రభాతవార్త:** మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అడిగిన ఐదు ప్రశ్నలకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి సమాధానం చెప్పాలని,అలా కాకుండా అనవసర విషయాలను మాట్లాడుతూ తప్పుదోవ పట్టించొద్దని జడ్చర్ల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాజీ మంత్రి లక్ష్మారెడ్డిపై మళ్లీ అనవసర, నిరాధారమైన ఆరోపణలు చేస్తూ తప్పించుకునే మాటలు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.గతంలో మాజీ మంత్రి అక్క విషయంలోనూ రెండెకరాల ప్రభుత్వ పొలం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, బాలానగర్ నుంచి గంగాపూర్ రోడ్డు తన హాయంలో మంజూరు చేయించానని,జడ్చర్ల మీదుగా వెళ్లిన కోదాడజాతీయ రహదారి విషయంలో పరిహారం ఇప్పించలేదని, సెజ్ కంపెనీల నుంచి తన ఖాతాకు డబ్బులు వచ్చాయని ఈ విషయాలపై ఎమ్మెల్యే నిరూపించాలని, రంగారెడ్డి గూడలో ఎండోమెంట్ భూములు ఎటు పోయాయో, ఎవరు పేరు మీద ఉన్నాయో తెలుపాలని ప్రజలకు సమాధానం చెప్పాలని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ప్రశ్నిస్తే ఇందులో ఏ ఒక్క అంశానికి నేడు ఎమ్మెల్యే సూటిగా సమాధానం చెప్పలేదని విమర్శించారు. మాజీ మంత్రి అడిగిన విషయాలకు సమాధానం చెప్పకుండా ప్రతి సారి ఏదో ఒక కొత్త విషయాన్ని తెరపైకి తెచ్చి దాటవేసే ధోరణిలో జనాలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. హుందాగా రాజకీయాలు చేయాలికానీ చిల్లరమాటలు మాట్లాడుతూ ఇష్టారీతిగా తమ నాయకుడి మీద ఆరోపణలు చేయడం సరికాదని హితువుపలికారు.

## శ్రీసరస్వతి శిశు మందిర్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్ట్

**ఊట్కూర్, జులై 19 ప్రభాతవార్త :** ఊట్కూరు మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో శనివారం విద్యార్థుల ఆధ్వర్యంలోఫుడ్ ఫెస్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సొంతంగా వివిధ రకాల వంటకాలు తయారు చేసుకుని పాఠశాలకు తీసుకువచ్చి ప్రదర్శించారు. తయారు చేసిన వంటకాలకు ధర నిర్ణయించి విక్రయించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రోషినప్ప మాట్లాడుతూ బాల్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల విద్యార్థుల్లో వ్యాపారం పై అవగాహన స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రబంధ కారాన్ని సభ్యులు భీమ్‌రాజ్, వై.రాములు, రఘువీర్, ఎం.భరత్, లక్ష్మీకాంత్, రాజు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల కులవృత్తిని దెబ్బతీసే ఆర్టికల్ 19 ఎత్తివేయాలి

**ఊట్కూర్,జూలై 19 ప్రభాతవార్త:** నాయీబ్రహ్మనేతరులు సెల్యూన్లు నడుపొద్దని ఊట్కూరు మండలం నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు తారకృష్ణ అన్నారు. పుట్టుక నుండి చావు వరకు అన్నిట్లో ముందు ఉండే నాయి బ్రాహ్మణుల కులవృత్తిని ఇతర మతస్తులు చేయడానికి వీలు లేదు. అలాగే కులవృత్తిని వేరేవాళ్లు చేయడం ద్వారా నాయి బ్రాహ్మణులు చాలా నష్టపోతున్నారు. కాబట్టి ఆర్టికల్ 19ని రద్దు చేయాలని హైకోర్టును కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోర్ల వెంకటేష్, ఉట్కూరు పట్టణ అధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందితుడి రిమాండ్

**ఉట్కూరు, జూలై 19 ప్రభాతవార్త :** ఉట్కూరు మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన మాల చంద్రప్ప ఇచ్చిన ఫిర్యాదుపై నమోదైన సి ఆర్ నెంబర్ 92/2025 దొంగతనం కేసులో నిందితునిగా ఉన్న మాల లక్ష్మణ్‌ను పట్టుకుని విచారించగా దొంగతనం చేసిన విషయాన్ని అంగీకరించగా నిందితుడి నుంచి రూ.50 వేలు,10 తులాల వెండి, ఏడు గ్రాములబంగారు పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని నిందితున్ని రిమాండ్‌కు పంపినట్టు ఎస్సై రమేష్ తెలియజేశారు. విషయాన్ని ఛేదించినందుకు ఎస్సైను సర్కిల్ పార్టీ సిబ్బందిని డీఎస్పీ లింగయ్య అభినందించారు.


నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు వివరిస్తున్న ఎస్సై

## జిల్లాస్థాయి మహిళా సంఘాల్లో నవాబుపేట టాప్

◆830 సంఘాలకు వడ్డీ లేని రుణాలు : ఏపిఎం జీవరత్నం
◆ఇందిర మహిళా శక్తి సంబరాల్లో నవాబుపేట మహిళా సంఘ సభ్యులు


మాట్లాడుతున్న ఎపిఎం

**నవాబుపేట, జూలై19 ప్రభాతవార్త:** ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అందించడం పట్ల మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం జడ్చర్ల కేంద్రంలోని చంద్ర గార్డెన్‌లో నిర్వహించినఇందిరా మహిళ శక్తి సంబరాల్లో నవాబుపేట మండలానికి 830సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నారని ఏపిఎం జీవరత్నం అన్నారు. జిల్లాస్థాయిలో నవాబుపేట మహిళా సంఘాల్లో ముందంజలో ఉందని అధికారులు ప్రశంసించారని అన్నారు. సంఘంలో ఉన్న సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే ప్రమాద బీమా,రుణ బీమా వర్తింపజేస్తోందన్నారు. మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన రాములమ్మ కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది. అందుకు గాను శ్రీనిధి ప్రమాద బీమాకింద పది లక్షల రూపాయల చెక్కును శ్రీనిధి అధికారులు అందజేశారు. అదేకాక ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు, పెట్రోల్ పంపులు నిర్వాహణ, చేపల పెంపకం, పెరిటి కోళ్ల పెంపకం, పాల డైరీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన


పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

**బిజినేపల్లి, జూలై 19 ప్రభాతవార్త:** పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపరిధిలోని గాయత్రి ఉన్నతపాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత,హ్యాండ్ వాషింగ్ (చేతులు కడుగు విధానంపై ) ఆరోగ్య కార్యకర్త కూన గోవర్ధన్ అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటిస్తే కాలానుగున వచ్చే వ్యాధులు వ్యాపించకుండా ఆరోగ్యంగా జీవించవచ్చని విద్యార్థులకు చెప్పారు. నిత్యం స్నానం చేయాలని, శుభ్రమైన దుస్తులు ధరించాలని,వారానికి ఒకసారి చేతి గోళ్లను కత్తిరించుకోవాలని, భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత ప్రతి ఒక్కరూ చేతులు శుభ్రపరచుకొని భోజనం చేయాలని సూచించారు. వర్షాకాలంలో అప్పుడే వండిన వేడివేడి ఆహార పదార్థాలను భుజించాలని చెప్పారు. తగినంత మంచినీరు నిత్యం ఎనిమిది గంటలు నిద్రపోవడం వల్ల ఆరోగ్యంమెరుగ్గా ఉంటుందని వివరించారు.కార్యక్రమంలో ఏఎన్ఎం గజవర్ధనమ్మ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఫీ అహ్మద్, ఉపాధ్యాయులు శివకుమార్ తదితరులు ఉన్నారు.

## రైతులతో మమేకమైన పీయూ విద్యార్థులు



**మహబూబ్‌నగర్, జూలై19, ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ విభాగాధిపతులు గాలన్న, బండి పర్వతాలు ఆధ్వర్యంలో విద్యార్థులతో మహబూబ్నగర్ పట్టణం లోనీ జమిస్తాపూర్ గ్రామంలో విద్యార్థులు ఫీల్డ్ వర్క్‌లో పాల్గొన్నారు. రైతుల సమస్యలు, పంటల వివరాలు అడుగగా పంట ధాన్యాన్ని సమీపంలోని మహబూబ్నగర్ వ్యవసాయ మార్కెట్లో ఎగుమతి చేస్తున్నామని తెలియచేశారు. సేంద్రీయ ఎరువులు వాడాలని,రసాయన ఎరువులు వల్ల భూముల సారవంతం తగ్గుతుందని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని వ్యవసాయ పథకాలు, రుణాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గొల్ల బాలయ్య అనే రైతు మాట్లాడుతూ కూలీల భారం,పెట్టుబడి ఖర్చులు ఎక్కువ అవుతున్నాయని, గిట్టుబాటు ధర కల్పించాలని ఆవేదన వ్యక్తం చేశాడు.కార్యక్రమంలో విద్యారులు స్వప్న ,అఖిల, శ్రీవాణి, స్నేహ, లక్ష్మీ,ఆశమ్మ, శేఖర్, అరవింద్ పాల్గొన్నారు.

## నల్లమలకు పీయూ బృందం

### - ఔషధ మొక్కల అధ్యయనానికి పయనం



నల్లమలలో ఔషధ మొక్కల అధ్యయనం చేస్తున్న పీయూ అధ్యాపక,విద్యార్థి బృందం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై19, ప్రభాతవార్త:** ఔషధ మొక్కలు ఇతర ఇండియన్ మొక్కల అధ్యయనం గురించి పాలమూరు విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగం విద్యార్థులు, అధ్యాపకులు శనివారం నల్లమల్ల ప్రాంతంలో పలు ప్రదేశాలను సందర్శించారు. మల్లెల తీర్థం ఇతర ప్రదేశాలను సందర్శించి అక్కడ అరుదైన మొక్కలు, వృక్షజాతులను అధ్యయనం చేయనున్నారు. వీరికి రిజర్వ్ ఫారెస్ట్ అధికారులు రూట్ మ్యాప్‌ను తయారుచేసి వారికి తోడ్పాటు అందిస్తారని తెలిపారు. ఈ విధమైన సహజమైన అడవుల్లో లభించే ఔషధ మొక్కల అధ్యయనం ద్వారా విద్యార్థులు ప్రత్యక్ష అనుభూతిని పొందుతారని పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్, రిజిస్టర్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు, ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి అధ్యాపకులను విద్యార్థులను ప్రత్యక్ష అనుభూతి పొందాలని ప్రశంసించారు. కార్యక్రమంలో వృక్ష శాస్త్ర విభాగాధిపతి డా శివ కుమార్ సింగ్, డాక్టర్ బృందాదేవి డాక్టర్ ఏం రాణమ్మ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ట్రాక్టర్ డ్రైవర్‌కు లైసెన్స్ కచ్చితంగా ఉండాలి

**మద్దూర్, జూలై 19 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలో శనివారం స్థానిక ఎస్సై విజయ్ కుమార్ ప్రతి ట్రాక్టరును క్షుణ్ణంగా పరిశీలించి లైసెన్స్ లేకుంటే ట్రాక్టర్లను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై ట్రాక్టర్ డ్రైవర్లకు తెలిపారు. ఓవర్ స్పీడ్ అక్రమ ఇసుక రవాణా ఎట్టి పరిస్థితుల్లో చేయవద్దని ఎస్సై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిథున్‌రెడ్డి మామకు సీఎం రేవంత్ రెడ్డి పరామర్శ


రామేశ్వర్ రెడ్డిని పరామర్శిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి,చిత్రంలో జితేందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్, జూలై19,ప్రభాతవార్త:** ఢిల్లీ అధికార ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు(క్రీడలు), మాజీ ఎంపీ ఏపి జితేందర్ రెడ్డి వియ్యంకులు, ఏపి మిథున్ రెడ్డి మామయ్యను జూబ్లీహిల్స్ లోని అపోలో హాస్పిటల్ లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పరామర్శించారు. మిథున్ రెడ్డి మామయ్య రామేశ్వర్ రెడ్డి ఆరోగ్యం క్షీణించడంతో ఆయన జూబ్లీహిల్స్ అపోలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనను పరామర్శించారు ఆయన ఆరోగ్యం గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

## ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఈఓకి వినతి

**రాజాపూర్, జూలై 19 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు బాల్‌రాజ్ అన్నారు. శనివారం రాజాపూర్ మండల ఏబీవీపీ శాఖ అధ్వర్యంలో మండల విద్యాధికారి సుధాకర్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాల్‌రాజు మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మండలంలో గుర్తింపు లేని పాఠశాలల మీద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలను తీసేయాలని డిమాండ్ చేశారు. పేద,బడుగు బలహీన వర్గాల పిల్లల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు.పుస్తకాల పేరుతో విద్యను వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. నిబంధనలు పాటించని పాఠశాలలపై భారీ ఎత్తున ఆందోళనకార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు హన్మగాళ్ల బాల్‌రాజ్, మణికంఠ, బాలకోటి, చందు, పవన్, దాస్ పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**బిజినేపల్లి, జూలై 19 ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాగర్‌కర్నూలు జిల్లా మూడో మహాసభ జయప్రదం చేయాలని సిపిఐమండల సహాయ కార్యదర్శులు ఈర్ల భూపేష్, ఏ.మధు గౌడ్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా మూడో మహాసభను కలవకుర్తి పట్టణంలో ఆగస్టు 1,2 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు పెద్దఎత్తున లట్టుపల్లి నుండి జన సమీకరణ చేసి మహాసభను జయప్రదం చేయాలని కోరడం జరిగింది. సిపిఐ నాయకులు మంగంపేట శీను, బుగ్గ నాగన్న, ఉషన్న, చంద్రయ్య, రాములు పాల్గొన్నారు.



## శ్రీ జయరామ మోటార్స్‌ఆధ్వర్యంలో.. 20001వ మారుతీ కారు విడుదల


మారుతీకారును కస్టమర్‌కు అందజేస్తున్న ఎంపీ డీకే అరుణ, బెక్కరి రాంరెడ్డి

**మహబూబ్‌నగర్,జూలై19, ప్రభాతవార్త:** 1974వ సంవత్సరంలో చిన్న వ్యాపారంగా ప్రారంభించిన శ్రీరామ జయరామ సంస్థలు అంచెలంచెలుగా ఎదుగుతూ 2012లో మారుతీ కారు డీలర్ షిప్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ ఏరకు శనివారం ఇరవై వేల ఒకటవ మారుతీ కారును ముఖ్య అతిథిగా విచ్చేసిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ చేతులమీదుగా కస్టమర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జయరామ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ బెక్కరిరాంరెడ్డి మాట్లాడుతూ కస్టమర్ల ఆదరాభిమానాలే తమ పెట్టుబడిఅని, సేల్స్ తర్వాత సర్వీస్ పై ప్రత్యేక దృష్టి సారించి నేడు ఇరవై వేల కారును కస్టమర్ కి అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ మైలురాయిని అధిగమించిన బెక్కరి రాంరెడ్డిని పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జయరామ డైరెక్టర్ బెక్కరి జయలక్ష్మి  మ్మ, సీఈవో విక్రం, షోరూం జనరల్ మేనేజర్ వేనుగోపాల్ రెడ్డి మరియు కస్టమర్లు పాల్గొన్నారు

## క్షతగాత్రులకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

### - ప్రమాదఘటనపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆరా..


క్షతగాత్రులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**జడ్చర్ల, జూలై19, ప్రభాతవార్త:** జడ్చర్ల మండల పరిధిలోని గంగా పూర్ వద్ద శనివారం సాయంత్రం జరిగిన ఆటో ప్రమాదంలో పలువురుకి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో గాయాల పాలైన చిరుగాని కృష్ణయ్య, మిద్దె ప్రకాష్, లింగంపేట్ రాములు, లక్ష్మణ్ నాయక్ తండాకు చెందిన ముడావత్ మధు, కోడుగల్‌కు చెందిన దగ్గుల ప్రవళికజడ్చర్లదవాఖానతోపాటు మహబూబ్‌నగర్‌కు తరలించారు. ఈమేరకు విషయం తెలుసుకున్న జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య, నాయకులు ఇంతియాజ్ ఖాన్, లక్ష్మీశంకర్ నాయక్,నవీన్‌రెడ్డి, రమేష్‌క్షతగాత్రులను పరామర్శించారు. ఫోన్ ద్వారా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ప్రమాద ఘటనపై ఆరాతీశారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులతో ఫోన్లో మాట్లాడారు.బాధిత కుటుంబాలను భరోసానిచ్చారు. అధైర్య పడొద్దని మనోధైర్యం చెప్పారు.

## జడ్చర్లను అభివృద్ధిలో నెంబర్ వన్ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చేయించలేదని ఆరోపించారు.తాను సీఎంరేవంత్‌రెడ్డితో మాట్లాడానని, ఉదండాపూర్ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ డిసెంబర్ 9లోపు అందజేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ కోనేటిపుష్పలత,మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తంగేళ్లజ్యోతి, నాయకులు అల్వాల్‌రెడ్డి, బాద్మిరవిశంకర్, బాద్మి ధ్రువ, కౌన్సిలర్లు,మార్కెట్ డైరెక్టర్‌లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించాలి

### - క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల, జూలై19, ప్రభాతవార్త:** జడ్చర్ల నుంచి గంగాపూర్ వైపు వెళ్తున్న ఆటోబోల్తాపడి 13మందికి తీవ్రగాయాలయ్యాయి. ప్రమాద సమయంలో ఆటోలో 9మంది కళాశాల విద్యార్థులు ఉన్నారు. సమాచారం అందుకున్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్‌రెడ్డి వెంటనే స్పందించి, తీవ్రంగా గాయపడి జడ్చర్ల ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న క్షతగాత్రులనుపరామర్శించారు. మెరుగైన వైద్య అందించాలని వైద్యులను ఆదేశించారు.

## కొలువు దీరిన కొడి పీర్లు

**దేవరకద్ర,జూలై 19 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలంలో కొడి పీర్లను కొలువుదీరింప చేశారు. యానగుంది మౌలాలి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పాతేహాలు, కొడీ పీర్ల వేడుకలు ముమ్మారంగా కొనసాగుతున్నాయి. ప్రతి ఏడాది గ్రామంలో యానగుందిమౌలాలి కొడిపీర్ల వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే సాంప్రదాయ రీతిలో ఈఏడాది కూడా కౌకుంట్ల మండల కేంద్రంలో యానగుంది మోలాలి కొడి పీర్ల వేడుకలు నిర్వహిస్తున్నారు. నేడు రాత్రి పీర్ల సవారి నిర్వహించనున్నారు. సోమవారం పగలు సవారి వేడుకలతో ముగియనున్నది. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతిరోజు పీర్ల వద్దఆధ్యాత్మిక కార్యక్రమాలతో, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.అదేవిధంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కందూర్లు చేసి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. దీంతో పీర్ల చావడి ప్రతిరోజు భక్తులతో కిటకిటలాడుతుంది.

## దుప్పల్లి శ్రీరాములుకు ప్రతిభా పురస్కారం

**మహబూబ్‌నగర్, జూలై19, ప్రభాతవార్త:** సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయం వారు వివిధ రంగాల్లో సేవలు అందించిన 12 మంది ప్రముఖులకు2024 సంవత్సరానికిగాను ప్రతిభా పురస్కారాలను అందజేశారు. అందులో మహబూబ్నగర్ జిల్లాకు చెందిన దుప్పల్లి శ్రీరాములు నాటకరంగం తరపున ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పురస్కార ప్రధానోత్సవానికి రాష్ట్ర కార్మిక, ఉపాధి,గనుల శాఖమంత్రి గడ్డం వివేక్, క్షేమ జనరల్ ఇన్సూరెన్స్ ఎండి వ్యాసకృష్ణ, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు వెల్దండ నిత్యానందరావు పాల్గొని నాటకరంగంలో అవార్డు పొందిన దుప్పల శ్రీరాములుకు పలువురు శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.